క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. – డాబాగార్డెన్స్

మహిళా కళాశాలలో రంగోలీ పోటీలు



సేవ్ ది గర్ల్ చైల్డ్ అంటూ విద్యార్థులు వేసిన ముగ్గు

డాబాగార్డెన్స్ : గురువారం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రంగోలీ పోటీలు నిర్వహించారు. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శోభారాణి బహుమతులు అందజేశారు. నేషనల్ జెండర్ క్యాంపెయిన్ నయాచేతన్ 2.0 నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రంగోలీ ఆనందానికి, అనుకూల ఆలోచనకు, సంపదకు నిలయమని తెలిపారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కో ఆర్డినేటర్ కేవీఎస్ నాగలక్ష్మి, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

మార్కెట్లకు క్రిస్మస్ కళ



క్రిస్మస్ సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళ

కంచరపాలెం : క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మార్కెట్లు కళకళలాడుతున్నాయి. జ్ఞానాపురం, కంచరపాలెం, ఊర్వశి కూడలి, తాటిచెట్లపాలెం, మర్రిపాలెం, ఎన్‌ఏడీ కూడలి తదితర ప్రాంతాల్లో క్రిస్మస్ సామగ్రి విక్రయాలు జోరందుకున్నాయి. పలు రకాల రంగులు, ఆకారాల్లో నక్షత్రాలు (స్టార్స్), క్రిస్మస్ ట్రీస్, గంటలు, బెలూన్లు, శాంతాక్లాజ్ దుస్తులు, పశువులపాకల సెట్లు, విద్యుత్ దీపాలు ఇలా అనేక రకాల వస్తువులు విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఉత్సాహం చూపుతున్నారు.

నూతన కార్యవర్గం

మహారాణిపేట : ఏపీ జేఏసీ (అమరావతి) మహిళా విభాగం విశాఖ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటైంది. నూతన కార్యవర్గ సభ్యులతో గురువారం రెవెన్యూ భవన్‌లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, విశాఖ శాఖ చైర్మన్ ఎస్.ఎ.త్రినాధరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, చైర్‌పర్సన్ పి.లక్ష్మి, స్టేట్ ఉమెన్ వింగ్ ప్రధాన కార్యదర్శి పి.విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు సత్తి నాగేశ్వరరెడ్డి, కోశాధికారి బి.రవిశంకర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మహిళా విభాగం నూతన చైర్‌పర్సన్‌గా పాణిగ్రహి శైలజ ఎన్నికయ్యారు. అసోసియేట్ చైర్‌పర్సన్‌గా ఉప్పిన వెంకట లక్ష్మి, కో–చైర్‌పర్సన్లుగా యర్రమిల్లి కామేశ్వరి, కె.నివేదిత, పి.ఇందిరా లావణ్య, ఎస్.సుభాషిణి, ప్రధాన కార్యదర్శిగా కె.కిరణకుమారి, కార్యదర్శులుగా ఆర్.భారతి, సీఎస్ఈ సుభాషిణి, ఆర్.అనిత, బి.భవానీ, కోశాధికారిగా పి.వెంకట విజయ భారతి ఎన్నికయ్యారని జిల్లా అధ్యక్షుడు త్రినాథ్ తెలిపారు.

జన హృదయ నేత.. సంక్షేమ ప్రదాత

- ఘనంగా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు
- వాడవాడలా వెల్లువెత్తిన సంబరాలు
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న కార్యకర్తలు

గతంలో ఎక్కడా చూడని.. ఎన్నడూ వినని రీతిలో పాలన సాగిస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ పరిధిలో వాడవాడలా అంగరంగ వైభవంగా జరిగాయి. పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు అందజేశారు. మరింతగా జనరంజక పాలన అందిస్తూ చిరస్థాయి కీర్తినార్జించాలని ఆకాంక్షించారు.



ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో పండ్లు, రొట్టెలు అందజేస్తున్న కార్పొరేటర్ మేరీజోన్స్



జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న అధ్యక్షుడు ఆనందరావు



35వ వార్డులో భారీ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



33వ వార్డులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్



27వ వార్డులో సర్వేశ్వరరెడ్డికి కేక్ తినిపిస్తున్న అమ్మాజీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సీతంరాజు సుధాకర్, నాయకులు

డాబాగార్డెన్స్/జగదాంబ/అల్లిపురం/మహారాణిపేట/సీతమ్మధార/కంచరపాలెం : కోట్లాది మంది అభిమానులున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. గురువారం జీవీఎంసీ 35వ వార్డు అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో కనకరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి దృష్టికి ఆయన సేవలు తీసుకెళ్తామని అన్నారు. అనంతరం 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 30వ వార్డు ప్రెసిడెంట్ దశమంతుల మణిక్యాలరావు, క్లస్టర్ ఇన్‌చార్జి కోన శంకర్, పార్టీ సిటీ సెక్రటరీ ఆదివిష్ణు, లండా రమణ, సుబ్రమణ్యం, జి. గంగాధర్, రాము, రమణమ్మ, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో..

జీవీఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ఎదురుగా గల యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం. ఆనందరావు కేక్ కట్ చేసి యూనియన్ నాయకులు, జగన్ అభిమానులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమం–అభివృద్ధి ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. యూనియన్ నాయకులు సత్యం, కింతాడ శ్రీనివాసరావు, బంగారి కుమార్, మందా సూరిబాబు, జి. శ్రీనివాస్, పి. కనకరాజు, కె. దుర్గాప్రసాద్, రామకృష్ణ, జీవన్, సాగర్‌మూర్తి, రవి తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

33వ వార్డులో..

వార్డు నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నాయకులు పచ్చిరిపల్లి రాము, ఎం.రమేష్, పి.ఊర్వశి తదితరులు పాల్గొన్నారు.

- వార్డు నాయకుడు, మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం ఆదేశాల మేరకు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో వేంకటేశ్వరమెట్ట పైన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు రమణారెడ్డి, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు పాల శ్రీహరిరెడ్డి, చిన్నమ్మలు, నీలాపు అయ్యప్పరెడ్డి, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అంతకు ముందు ఉచిత డెంటల్ క్యాంపు, విజన్ ట్రీ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మానస, పిల్లి శివ, సీహెచ్ అప్పారావు, వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ప్రతనిధులు శరగడం మోహన్, కోరిబిల్లి త్రినాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- వార్డు నాయకుడు రంధి గోపీకృష్ణ ఆధ్వర్యంలో బంగారుమెట్ట జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు నీలాపు అయ్యప్పరెడి, ఏవీ మహేష్, భీశెట్టి రాజు, వెంకటప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ సమాజంలో రోగులకు భోజనాలు పంపిణీ చేస్తున్న చెన్నా జానకీరామ్, పార్టీ నాయకులు

34వ వార్డులో..

వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో అచ్చియ్యమ్మపేటలోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వార్డు నాయకులు లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27వ వార్డులో..

- జీవీఎంసీ 27వ వార్డు దొండపర్తిలో వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా వార్డు అధ్యక్షుడు సర్వేశ్వరరెడ్డి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. సీఎం జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. డైరెక్టర్ పద్మనాభం అమ్మాజీ, రామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పాలికల సోమినాయుడు, మల్లేశ్వరి, పిల్లి అజయ్‌రెడ్డి, అంగటి కుమారి, పాలికల వీర్రాజు, పద్మ, వెంకటరావు, జయరాజు, ఈతలపాక రవిశంకర్, శివాజీ, దేవి, రాధ పాల్గొన్నారు.

39వ వార్డులో..

- జీవీఎంసీ 39వ వార్డులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పార్టీ మండల అధ్యక్షురాలు, కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేసి, కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రసాదం అందజేశారు. జేసీఎస్ కన్వీనర్ సనపల రవీంద్ర భరత్, పార్టీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

- జీవీఎంసీ 29వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ వైస్ ప్రెసిడెంట్ ఉరికిటి నారాయణరావు ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హోమ్‌లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేద మహిళలకు చీరలు, పళ్ల పంపిణీ చేశారు. వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు. సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



35వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న విల్లూరి

35వ వార్డులో..

- జీవీఎంసీ 35వ వార్డులో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. గాజుల వీధిలో కేక్‌కట్ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. 29, 31 వార్డుల కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణ, బిపిన్‌కుమార్‌జైన్, పార్టీ సీనియర్ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

31, 36 వార్డుల్లో..

36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్, వార్డు నాయకుడు మాసిపోగు రాజు నేతృత్వంలో ప్రేమసమాజం కుష్టు నివారణ కేంద్రంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, రొట్టెలు, అల్పాహారం ఏర్పాటు చేశారు.

31వ వార్డులో..

వార్డులో మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. పెంటకోట రాజు, గారి రాంబాబు, పెంటకోట బాబూరావు, కొండా భవానీ, గంటా శ్రీను, నాయుడు, పాల్, దుర్గ, కృష్ణారెడ్డి, దండ గణేష్, సత్య తదితరులు పాల్గొన్నారు.

37వ వార్డులో..

- జీవీఎంసీ 37వ వార్డు రెల్లివీధిలో వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ పేదలకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రేమ సమాజంలో రోగులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి ఆకులు ఏసు, ఏపీ టూరిజం డైరెక్టర్ డేవిడ్ రాజు, మత్స్యకార నాయకులు వాసు, మహిళా ప్రెసిడెంట్ సత్యవతి, వార్డు కన్వీనర్లు గనగల రామరాజు, సారిక దైవ కుమార్, నిమ్మకాయల ఆదిలక్ష్మి, ఆనంద్, డాక్టర్ రమణ, శేఖర్, రామచంద్రరావు, రోజా, రమణి, గృహసారథులు పాల్గొన్నారు.

టౌన్‌హాలు సచివాలయంలో..

గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పీజే గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో 38వ వార్డు టౌన్‌హాలు సచివాలయం (చిన్నమ్మవారి వీధి)లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు అనిమిరెడ్డి రమణ, బి.వి.అశోక్‌కుమార్, రాజేష్, మురళి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

41వ వార్డులో..

కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు జ్ఞానాపురం వైఎస్సార్‌సీపీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీధర్ నేతృత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అచ్చియ్యమ్మపేటలో చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి తదితరులు



బంగారుమెట్టలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న సీతంరాజు సుధాకర్



వేంకటేశ్వరమెట్టలో చీరలు పంపిణీ చేస్తున్న రమణారెడ్డి, బొడ్డేటి ప్రసాద్



39వ వార్డులో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న కొల్లి సింహాచలం



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీధర్

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన



జెండా ఆవిష్కరిస్తున్న బొర్రా విజయలక్ష్మి, పార్టీ శ్రేణులు



29వ వార్డులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న పీతల వాసు

అల్లిపురం : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని నీలమ్మ వేప చెట్టు అమ్మవారి దేవస్థానం చైర్‌పర్సన్ బొర్రా విజయలక్ష్మి అన్నారు. గురువారం మధ్యాహ్నం 33వ వార్డు వేంకటేశ్వరమెట్ట–2 సచివాలయం పరిధిలో సచివాలయ ఇన్‌చార్జి, కన్వీనర్ బొర్రా శ్రీనివాసరెడ్డి, పీవీ నరసింహారెడ్డి, వెలిశెట్టి లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. వై నాట్ 175 నినాదాన్ని నిజం చేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం సచివాలయం పరిధిలో గల పెద్దలు, వృద్ధులు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు పి.రాము, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

29వ వార్డులో..

డాబాగార్డెన్స్ : జీవీఎంసీ 29వ వార్డు రామజోగిపేట సచివాలయం పరిధిలో ×ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే÷కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పీతల వాసు నేతృత్వంలో సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండా ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఇంటిపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు వార్డు నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవాలి



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

మహారాణిపేట : ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. గురువారం జ్ఞానాపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్డులను ప్రతి ఆస్పత్రి తప్పనిసరిగా స్వీకరించి రోగులకు వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

23న గీతా స్వాధ్యాయ యజ్ఞం

డాబాగార్డెన్స్ : ఆకాశవాణి కేంద్రం వెనుక ఉన్న ఉత్కల్ సాంస్కృతిక సమాజ్ ప్రాంగణంలో 23న గీతా స్వాధ్యాయ యజ్ఞం నిర్వహించనున్నట్టు గీతా ప్రచార సమితి అధ్యక్షుడు చావలి విశ్వేశ్వరరావు తెలిపారు. శ్రీనివాసానంద సరస్వతి మంగళాశాసనములతో గీతా జయంతి, ముక్కోటి ఏకాదశి స్వర్ణోత్సవాల సందర్భంగా ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గీతా ప్రచార సమితి సభ్యులచే సామూహిక సంపూర్ణ భగవద్గీత శ్లోకాల పారాయణ, వేద మంత్రోచ్ఛరణ, 54 మంది దంపతులచే గీతా స్వాధ్యాయ యజ్ఞం ఘనంగా నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆదాయ పన్ను శాఖ చీఫ్ కమిషనర్ అసిత్‌కుమార్ మహాపాత్ర పాల్గొంటున్నట్టు పేర్కొన్నారు.

చిన్నారుల కంటి సమస్యలపై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ సమత

మహారాణిపేట : తక్కువ బరువు, నెలలు నిండకుండా పుట్టిన చిన్నారుల్లో ఏర్పడే కంటి సమస్యలపై వైద్యులు, వైద్యాధికారులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఐపీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.సమత ఆర్‌వోపీ అంటే ఏమిటి, ఎటువంటి పిల్లలకు ఈ సమస్య వస్తుంది, ఎప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు చేయాలో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సూచన ప్రకారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షిత, కేజీహెచ్ పిల్లల విభాగాధిపతి డాక్టర్ ఎంఎస్ రాజు, పిల్లల వైద్యుడు డాక్టర్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ విశాఖ కన్వీనర్‌గా 'కదిరి'

డాబాగార్డెన్స్ : బహుజన్ సమాజ్ వాదీ పార్టీ విశాఖ జిల్లా కన్వీనర్‌గా నగరానికి చెందిన న్యాయవాది, మానవ హక్కుల కార్యదర్శి కదిరి రాము నియమితులయ్యారు. ఈ మేరకు విజయవాడలో గురువారం జరిగిన పార్టీ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో కదిరి రామును పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బి. పరంజ్యోతి ప్రకటించారు. పార్టీ కండువా వేసి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బీఎస్పీ ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు రాంజీ గౌతమ్, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు, పార్టీ నాయకులు కరణం తిరుపతిరావు, శివప్రసాద్, బోని కృష్ణ పాల్గొని కదిరి రామును అభినందించారు.

అమ్మ సన్నిధి.. భక్తజన పెన్నిధి



అమ్మవారి దర్శనానికి క్యూలో వేచి ఉన్న భక్తులు

- అత్యంత వైభవంగా మార్గశిర మాస రెండో గురువారం పూజలు
- కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- అర్ధరాత్రి తొలి దర్శనంతో పులకించిన భక్తజనం



స్వర్ణాభరణ అలంకరణలో సిరులతల్లి

డాబాగార్డెన్స్: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు.. విశాఖ వాసుల ఆరాధ్యదైవం సిరులతల్లి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా రెండో గురువారం పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. పసుపు, కుంకుమ నీళ్లతో అమ్మవారికి అభిషేకం జరిపారు. పెద్ద ఎత్తున క్షీరాభిషేకం నిర్వహించి, పసుపు పూశారు. అనంతరం అమ్మవారికి స్వర్ణాభరణ అలంకరణ చేసి బుధవారం అర్ధరాత్రి 12.05 నుంచి 1.30 గంటల వరకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు సత్యరూపవాణి, మళ్ల ధనలత, బెహర వెంకటరత్నం, బుద్దల అనురాధ, ఎస్.సతీష్, వంకాయల మారుతీప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, గురమ్మ, ఎస్.సురేష్, కొడమంచలి శ్రీనివాసశర్మ, ప్రత్యేక ఆహ్వానితులు ఏవీ రామకృష్ణారావు, గండెం ప్రకాష్, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు, కార్యనిర్వాహక ఇంజినీర్ సీహెచ్‌వీ రమణ తదితరులు అమ్మవారి సేవలో పునీతులయ్యారు. గురువారం రాత్రి వరకు 40 వేల పైబడి భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా టౌన్‌కొత్తరోడ్డు జగన్నాథస్వామి ఆలయ ప్రాంగణంలో సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

కనకమహాలక్ష్మికి పట్టు వస్త్రాల సమర్పణ

మార్గశిర మాసోత్సవాలు పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేసింది. ఆలయ సంప్రదాయం ప్రకారం టీటీడీ ప్రతినిధులకు స్వాగతం పలికి.. వారిచే అమ్మవారికి విశేష పూజలు చేయించారు. వేద ఆశీర్వచనం అనంతరం ప్రసాదం అందజేశారు.